W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-9-2025




07

## విద్యతోనే సమాజాభివృద్ధి

### వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంతర్‌రెడ్డి విద్యరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు.



## జీళ్ళచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారికి రూ.16.50 లక్షలతో అలంకరణ

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మికి భక్తులు ఘనంగా పూజలు చేశారు.

08



04

## ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.

# మణుగూరులో సంచలనం

## పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు

- ఐదు నెలల వ్యవధిలో రెండోసారి.. నిన్న సీఐ.. నేడు ఎస్ ఐ
- ఒక కేసులో రూ.40 వేలు డిమాండ్ చేసిన ఎస్సై రంజిత్‌కుమార్
- అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- ఖమ్మం ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్



మణుగూరు ఎస్సై రంజిత్ కుమార్



ఖమ్మం ఇన్చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్

మణుగూరు మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్‌స్టేషన్ మళ్లీ సంచలనాలకు కేంద్రబిందువైంది. కేవలం ఐదు నెలల వ్యవధిలోనే రెండోసారి ఏసీబీ దాడులు జరగడం పట్టణంలో చర్చనీయాం శంగా మారింది. శుక్రవారం ఏసీబీ అధికారులు పోలీస్‌స్టేషన్‌పై దాడులు నిర్వహించి ఎస్సై రంజిత్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ వివరాల ప్రకారం.. మణుగూరు పోలీస్ స్టేషన్ లోని క్రైమ్ నంబర్ 292/2025 గా నమోదైన చీటింగ్ కేసులో నిందితులకు స్టేషన్ బేయిల్ ఇచ్చేందుకు ఎస్సై రంజిత్‌కుమార్ రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తేలింది. ఆడియో, వీడియో ఆధారాల ఆధారంగా ఎస్సైను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ డిఎస్పి తెలిపారు.

03



08

## చీకటి సూర్యులకు శుభవార్త..

### 29న సింగరేణియులకు లాభాల బోనస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 29వ తేదీన సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటాను చెల్లించనున్నారు.



## పెరుగుతున్న గోదావరి

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి గోదావరిలో చేరడంతో గంట గంటకు నీటిమట్టం పెరుగుతుంది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తున్నట్లు ప్రకటించారు.



05

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండు

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

మహా పత్రిక

# ఘనంగా ఐలమ్మ వేడుకలు

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, మహా:** చాకలి ఐక్య వేదిక ఆధ్వర్యంలో మణుగూరు మండలంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆకర్షణగా నిలిచిన ఈ ర్యాలీ అశోక నగర్లో ప్రారంభమై సురక్ష బస్టాండ్ మీదుగా పీవీ కాలనీ వరకు బైక్ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. యువత పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని నినాదాలతో ఊరంతా సందడి చేశారు. మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, నవీన్, శివ, కాటబోయిన నాగేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, ఎం.చారి, త్రిమూర్తులు, గాండ్ల సురేష్, బత్తుల శ్రీనివాస్, ఐక్యవేదిక నాయకులు పున్నం బిక్షపతి, రాపర్తి శ్రీహరి, ఉమామహేశ్వరరావు, సత్య నారాయణ, సాంబశివరావు, ముజాకర్, బ్రహ్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ బహుమతులు



**సత్తుపల్లి,మహా:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్ ఆదేశానుసారం డీలక్స్, సూపర్ లగ్జరీ,లహరి అన్ని రకాల ఏ.సి ప్రత్యేక బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డ్రా నిర్వహించి డ్రా లో గెలుపొందిన ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత ప్రకటించారు.ఈనెల 27వ తారీకు నుండి అక్టోబర్ 6 వ తారీఖు వరకు నిర్ణీత బస్సుల్లో ప్రయాణం చేసి ప్రయాణికుని టికెట్ వెనక భాగంలో తమ చిరునామా,ఫోన్ నెంబర్ పొందుపరిచి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా బాక్స్ లో వేయాలని డిపో మేనేజర్ సునీత సూచించారు.ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో సత్తుపల్లి,వి ఎం బంజర,కల్లూరు, అశ్వరావుపేట బస్టాండ్ లలో ప్రత్యేక లక్కీ డ్రా బాక్స్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రీజియన్ పరిధిలోని ప్రయాణికులలో లక్కీ డ్రా నిర్వహించి ముగ్గురు విజేతలను నిర్ణయించి ప్రధమ బహుమతి 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు,తృతీయ బహుమతి 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులు, శ్రేయోభిలాషులు దసరా వేడుకను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని డిపో మేనేజర్ సునీత ఆకాంక్షించారు.

## మిషన్ భగీరథ కార్మికుడి కుటుంబానికి చేయూత



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కార్మికుడి సోమనబోయిన గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవలే ఆత్మహత్య చేసుకోగా, వారి కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అండగా నిలిచారు. శుక్రవారం వారి స్వగృహం పాలేరు వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ. కిరణ్, కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగరి. వీరబాబు, ఉపేందర్ రెడ్డి,షేక్. మీరా, బాలాజీ నాయక్, లచ్చయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మను పూలతో అమర్చిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని బాలికల ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినిలతో కలిసి పలు రకాల పూలు,ప్రత్యేక చెట్ల ఆకులు సేకరించి దసరా పండగ విశిష్టతకు అద్దం పట్టేలా నిర్వహించే బతుకమ్మలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తయారు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పండగ ముచ్చట్లు, ఆటపాటలు,చదువు ప్రాముఖ్యత వివరిస్తూ ఆనందంగా గడిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే రాగమయి ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



## ముదిగొండలో చిట్యాల ఐలమ్మ జయంతి



**ముదిగొండ సెప్టెంబర్ 26 మహా:** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం తాహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పుష్ప గుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీకని ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,జానీమియా,జూనియర్ అసిస్టెంట్స్ జ్యోతి రవీంద్ర పాల్గొన్నారు.

## లిచిట్యాల ఐలమ్మ గారి జయంతి వేడుకకు హాజరైన మాజీ జడ్పీటీసీ



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండలం తాళ్లగొమ్మూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకకు ముఖ్య అతిధిగా హాజరై చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించినా బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఐలమ్మ గారు తెలంగాణా ఉద్యమకారిణిగా, వీరవనితగా గుర్తిపు పొంది, తెలంగాణా గడ్డ కోసం భూ పోరాటానికి నాంది పలికిన వీరామాతగా సామాజిక ఆధునిక పరిణామనికి నాంది పలికిన స్త్రీ ధైర్య శాలిగా పోరాడిన మగువగా ఆడపడుచులందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గారు, వారితో పాటు ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ కృష్ణ గారు, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు చల్లకోటి పూర్ణ చందర్, సోము లక్ష్మి చైతన్య రెడ్డి, భూక్యా కృష్ణ, రజక సంఘ నాయకులు సట్టు ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాంజ్యా నాయక్‌కు నివాళులర్పించిన శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని రావి చెట్టుతండా నివాసులైన తేజావత్ రంజ్యా నాయక్ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. కూసుమంచి మండలం రేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు తేజావత్ శ్రీనివాస్ తండ్రి అయినా రాంజ్యా అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగ్రాహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, చాట్ల పరు శురాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్-టీచర్స్ మీటింగ్



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ "విద్య మన పిల్లల, కుటుంబాల, రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్నారు. ప్రతి ఒక్క లెక్చరర్ ఒక విద్యార్థిని దత్తత తీసుకొని వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. అలాగే కళాశాలలో విద్యతో పాటు విద్యార్థుల మానసికాభివృద్ధి కోసం ఆటలు, టెలిమానస్, హెల్ప్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక, ఆద్యపకేతర బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయ వంతం చేసారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఐలమ్మ జయంతి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, రవి, లాల్ బాబు, కృష్ణారావు ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో సంచలనం

- పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు..
- ఐదు నెలల వ్యవధిలో రెండోసారి సంచలనం
- ఒక కేసులో రూ.40 వేలు డిమాండ్ చేసిన ఎస్సై రంజిత్‌కుమార్
- అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- వివరాలు వెల్లడించిన ఖమ్మం ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్




**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్‌స్టేషన్ మళ్లీ సంచలనాలకు కేంద్రబిందువైంది. కేవలం ఐదు నెలల వ్యవధిలోనే రెండోసారి ఏసీబీ దాడులు జరగడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఏసీబీ అధికారులు పోలీస్‌స్టేషన్‌పై దాడులు నిర్వహించి ఎస్సై రంజిత్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ వివరాల ప్రకారం.. మణుగూరు పోలీస్ స్టేషన్ లోని క్రైమ్ నంబర్ 292/2025 గా నమోదైన చీటింగ్ కేసులో నిందితులకు స్టేషన్ బేయిల్ ఇచ్చేందుకు ఎస్సై రంజిత్‌కుమార్ రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తేలింది. ఆడియో, వీడియో ఆధారాల ఆధారంగా ఎస్సైను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ డిఎస్పి తెలిపారు. మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడుల సమాచారం పట్టణంలో విస్తృతంగా హల్‌చల్ చేసింది. సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ పోస్టులు చక్కర్లు కొట్టాయి. ఈ ఏడాది ఏప్రిల్ 21న అప్పటి సీఐ సతీష్‌కుమార్ ఏసీబీ వలలో చిక్కుకున్న ఘటన మరువకముందే మరోమారు పోలీస్‌స్టేషన్‌లోనే ఇలాంటి సంఘటన జరగడం స్థానికులను ఆశ్చర్యపరిచింది. శుక్రవారం జరిగిన ఏసీబీ దాడుల ప్రారంభంలో ఏ కేసు విషయం బయటకు రాకపోయినా, సీఐ ఆదేశాల మేరకే ఎస్సై రంజిత్ డబ్బులు డిమాండ్ చేశారన్న పుకార్లు ఊపందుకున్నాయి. తనకు సంబంధం లేని విషయాల్లోనూ తనను ఇరికించారని ఎస్సై రంజిత్ ఏసీబీ అధికారులకు చెప్పారన్న వార్తలు షికారు చేశాయి. ఇక మణుగూరు పోలీస్‌స్టేషన్‌కి సంబంధించిన అక్రమ ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా ఎస్సై ద్వారానే జరుగుతున్నాయన్న మాట కూడా వినిపించింది. చివరకు దాడులకు సంబంధించి ఎస్సై రంజిత్ కుమార్ ప్రమేయం మాత్రమే ఉందని ఏసీబీ అధికారి తేల్చడంతో పుకార్లకు తెరపడినట్లు అయింది. ఏది ఏమైనా... అక్రమాలను అరికట్టాల్సిన పోలీస్ శాఖలోనే ఐదు నెలల వ్యవధిలో ఇద్దరు అధికారులు వరుసగా ఏసీబీ వలలో చిక్కుకోవడం పోలీసుల నిజాయితీపై ప్రశ్నార్థకాన్ని మిగిల్చింది.



ఖమ్మం ఇన్చార్జ్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్



మణుగూరు ఎస్సై రంజిత్ కుమార్

# ప్రభుత్వ దోపిడీకి గురవుతున్న ఆశ్రమ పాఠశాల వర్కర్‌లు

**మణుగూరు, మహా:** ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్స్‌ను ప్రభుత్వ యంత్రాంగమే నిలువునా దోపిడీ చేస్తోందని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తీవ్రంగా మండిపడింది. గత 15 రోజులుగా మణుగూరులో నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వర్కర్స్ శిబిరాన్ని శుక్రవారం ఆ సమితి నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్స శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదివాసి వంట వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటోందని, వారికి నెలకు కనీసం 35 వేల రూపాయలు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్యూటీలో ప్రాణాలు కోల్పోతే 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గత సంవత్సరం నుంచీ వేతనాలు రాక వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి రావలసిన జీతాలను వెంటనే ఐటిడిఏ పీఓ చెల్లించాలని కోరారు. వర్కర్లు సమస్యలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకునీరు ఎత్తినట్లే వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కువగా ఆదివాసులే వంట పనులు చేస్తున్నారని, ప్రభుత్వం వారి పట్ల చిన్న చూపు చూస్తోందని దుయ్యబట్టారు. తెల్లవారుజామున హాస్టల్ వంట పనులు ప్రారంభించి రాత్రి 7 గంటల వరకు పని చేస్తున్నామని, కుటుంబ భారాన్ని మోస్తూ అనారోగ్యం పాలవుతున్నామని ఈ సందర్భంగా వర్కర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడిగ నారాయణ, ప్రధాన కార్యదర్శి కొమరం సైదులు, మడకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 మహా:** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో అమ్మ వారు దర్శనమిచ్చారు. ప్రతీ మండపం లో దుర్గాదేవి కి నగదు తో అలంకరించారు. మహిళ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని మోటాపురం లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, కాంగ్రెస్ మండల నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, టీడీపీ నాయకులు భాగం మురళీ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమించారని చెప్పారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలని అన్నారు. రజాకార్ల ఆరాచకాలపై ఎదురు తిరిగిన పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహిళల్లో స్ఫూర్తిని నింపిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యాక్రమంలో పి. విజయలక్ష్మి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా అధికారులు, బి.సి.సంఘ నాయకులు నేరెళ్ళ రమేష్, అజిత్ కుమార్, సర్వేశ్, కె.వసంత రావు, బి.శ్రీనివాస్, ఆర్.వెంకటయ్య, ఎం.బిక్షం, బి.జయమ్మ, కొదుమురి సత్యనారాయణ పాల్గొన్నారు.

# వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్‌లో పెట్టుకోవాలి

## భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** పోలీస్ శాఖలో పనిచేసే డ్రైవర్లు నిత్యం తమ వాహనాల కండిషన్ ను తనిఖీ చేసుకుంటూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను ఎస్పీ రోహిత్ రాజు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు. అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో నిబద్ధతతో పని చేసే వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ మోటారు వాహనాల అధికారి సుధాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలమ్మ జీవితం నేటితరంకు ఆదర్శం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 మహా:** చాకలి ఐలమ్మ జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి ని ఘనంగా నిర్వహించారు. అమె విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రజకార్ల పై సాగించిన పోరాటం ను గుర్తు చేశారు. భూస్వాముల కు వ్యతిరేకంగా చేసిన ఉద్యమాలు చేసి భూ పోరాటం కు నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, షర్ఫుద్దీన్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. మల్లెబోయిన గోవిందరావు. బాజా రామకృష్ణ. సూరేపల్లి జ్ఞానరత్నం, . సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి. సూరిబాబు, రాధాకృష్ణ, పుట్టా సత్యనారాయణ, కొండలరావు, క్రాంతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో విజయాలు సాధించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 మహా :** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ ఒక్కరూ సమిష్టిగా పని చేసి విజయం సాధించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు. మండలం లోని నేలకొండపల్లి, అమ్మగూడెం గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణాలకు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు నాయకులు శాఖమూరి రమేష్. గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, నంబూరి రామారావు, రాయపూడి నవీన్, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, కొమ్మినేని విజయ్బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



**సత్తుపల్లి,సెప్టెంబర్26:మహా:** ఎర్రజెండాతోనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో పేద ప్రజల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ఏర్పాటుచేసిన గ్రామస్థాయి జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నాగేశ్వరరావు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ శాఖ కార్యదర్శి బండి వేలాద్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సున్నం నాగేశ్వరరావు మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ కాలువను సింగరేణి సంస్థ సహాయంతో పూడ్చి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫ్లమైందని, పంటలకు సకాలంలో యూరియా అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని దుయబట్టారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాద రాజకీయాన్ని వ్యతిరేకించాలని ,మహిళల హక్కులు,భద్రతకు వికాసం కలిగించే ఎవరికైనా బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం విఫలమైందని, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హత కలిగిన నిరుపేదలకు కాంగ్రెస్ జెండా పడితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్,మండల కార్యదర్శి జాజిరి జ్యోతి,సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలకిపోగు సర్వేశ్వరరావు,డివిజన్ కమిటీ సభ్యులు శీలం కరుణ, మండల నాయకులు బాల బుచ్చయ్య,వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సదానంద రావు,కువ్వారపు లక్ష్మణరావు, సహవత్ కృష్ణ,కావూరి వెంకటేశ్వరరావు, ప్రజా నాట్యమండలి డివిజన్ అధ్యక్షులు సండే సత్యం,ఆంబోతు చిట్టెమ్మ,బెజవాడ లక్ష్మీనారా యణ, సీతామహాక్ష్మి, దాట్ల రాంబాబు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-9-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్లు పథకం' అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గంలో ఆదివాసీలు, వెనుకబడిన కులాలవారు, పేదవారు ఎక్కువగా ఉన్నందున 3,500 ఇల్లు సరిపోవు అదనంగా మరొక 1000 ఇల్లు కావాలి అని రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే సీఎం ఎనుముల రేవత్ రెడ్డిని సంప్రదించి అదనంగా 1000 ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సొంత స్థలం ఉన్నవారికి తొలి దశలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించడమే ఇందిరమ్మ ఇళ్లు పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం 5 లక్షల రూపాయలు అందిస్తారని తెలిపారు. ఇంటి నిర్మాణం 4 దశల్లో ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని చెప్పారు. అర్హులైనటువంటి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏ ఈ వినీత, ఏఈ ట్రాన్స్కో వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ దుర్గాభవాని, ఎఫ్ఆర్ఓ తేజస్విని, ఏపీవో వీరభద్ర స్వామి, ఏఈ ఇరిగేషన్ నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఓసీలో గేట్ మీటింగ్



**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ గనిలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరై కంపెనీ స్థితిగతులు, కార్మికుల పలు సమస్యలపై మాట్లాడారు. ఇటీవల కోల్కతాలో జరిగిన జెబిసిసిఐ 6వ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్జన ప్రసాద్, ప్రత్యామ్నాయ వేజ్ బోర్డు మెంబర్, తెలంగాణ ప్రభుత్వ వేజ్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు పిఎల్ఆర్ బోనస్ పెంపుదల కోసం కృషి చేయడం ద్వారా లాభాల వాటా 2360 కోట్లలో 819 కోట్లు అంటే 34 శాతం వచ్చేటట్లు సాధించారని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్ ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పిట్ సెక్రటరీ ఇంతియాజ్ పాషా, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, వెల్ఫేర్ అధికారిణి సాయి శ్వేత, ఇతర అధికారులు, సూపర్వైజర్లకు కార్మికులను పరిచయం చేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, కేంద్ర కమిటీ సభ్యులు బాలకృష్ణ, ఆల్టర్నేట్ జిఎం కమిటీ మెంబర్ పుసులూరి రామారావు, ఓసీ–టూ ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఎం.శ్రీనివాస్, ఎం.ఎన్.జి.ఓసీ ఫిట్ సెక్రటరీ ఇంతియాజ్ పాషా, జాయింట్ సెక్రటరీ ముతేష్ ముజాహిద్ పాషా, మైన్స్ కమిటీ సభ్యులు పూజారి శ్రీనివాస్, సీతారామరాజు, రాంబాబు, భాజా కార్తిక్, తాండ్ర కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



అశ్వాపురం.మహా.నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని రజక సంఘం మండల అధ్యక్షుడు గోకినపల్లి పెద్ద సత్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అశ్వాపురం రజక సంఘం మండల అధ్యక్షులు గోకినపల్లి పెద్ద సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గోకినపల్లి పెద్ద సత్యం, గోకినపల్లి సత్యనారాయణ, కనతాల నరసింహారావు, కుమ్మరి కుంట్ల రామలింగం, దొంతుసూరు మల్లయ్య, పావురాల లాలయ్య, నిమ్మల సత్యం, గోకినపల్లి కృష్ణ, కుమ్మరి కుంట్ల వెంకటరమణ పాల్గొన్నారు.

# కుంటుబడ్డ పంచాయతీ వ్యవస్థ

**బూర్గంపహాడ్ మహా:** ఇప్పటికే చిన్న పంచాయతీల కార్యదర్శులు రూ.2 లక్షలకు పైగా, పెద్ద పంచాయతీల వారు రూ.6లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అప్పు చేసి వివిధ పనులు చేయించారు. అయితే ప్రస్తుతం తమకు అప్పు ఇచ్చేవారు కూడా లేరని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆవేదన. గ్రామ పంచాయతీలకు ఏడాదిన్నర కాలంగా నిధులు రాక పల్లెలు సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్నాయి. వర్షాకాలం కావడంతో వీధులన్నీ బురదమయంగా మారాయి. రాత్రి వేళ కనీసం వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితుల్లో గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. ప్రస్తుతం బతుకమ్మ వేడుకలు జరుగుతుండగా రాత్రి అయిందంటే చీకట్లో వెళ్లలేక ఆడపడుచులు ఇబ్బంది పడుతున్నారు. ఇంతకాలం సొంత డబ్బుతో గ్రామాల్లో పనులు చేయించిన పంచాయతీ కార్యదర్శులు అప్పుల్లో కూరుకుపోయారు. ట్రాక్టర్ల డీజిల్, రిపేర్లు, తాగునీటి సరఫరాలో అయినా మరమ్మతులకు కూడా నిధుల కొరత వేధిస్తోంది. వీధుల్లో బురద పేరుకుపోగా బ్లీచింగ్ కొనేందుకు సైతం డబ్బు లేక కార్యదర్శులు ఏ పనీ చేయలేకపోతున్నారు

# రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 మహా :** అక్టోబర్ 6వ తేదీన కూసుమంచి మండలంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పరిష్కారం పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతంలో ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయకపోవడంతో పాటు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్, నేలకొండపల్లి మండల కార్యదర్శి రచ్చ నర్సింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోటకూరి రాజశేఖర్ పాల్గొన్నారు.

# ముదిగొండలో చిట్యాల ఐలమ్మ జయంతి

**ముదిగొండ సెప్టెంబర్ 26 మహా:**



తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం తాహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటా నికి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీకని ఐలమ్మ సేవలను కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహ సాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,జానీమియా,జూనియర్ అసిస్టెంట్స్ జ్యోతి రవీంద్ర, జీపీఓలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి



**మణుగూరు, మహా:** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీవీ కాలనీ క్రాస్ రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్దనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబులు మాట్లాడుతూ.. ఆనాటి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు వరుసలో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని. ఆమె పోరాటం అందరికీ ఆదర్శమని, ఆ స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సీనియర్ నాయకులు మంగి వీరయ్య, ఎస్కే సర్వర్, మహిళా సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, నాయకులు పాయం శీను, కొత్తపల్లి సీతారాములు, కన్నేబోయిన ప్రసాద్, అడర్ల రాములు, వజ్జా వెంకటేశ్వర్లు, రంజిత్, కొడిమెల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పనులకు శంకుస్థాపన



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక మరమ్మత్తు పనులకు కోటి రూపాయల వ్యయంతో కాలేజ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు కళాశాల ఉపాధ్యాయ బృందం సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండలాధ్యక్షులు దేవా నాయక్ పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు ఎం పి ఓ గణేష్ గాంధీ నవీన్ ఈది గణేష్ రెడ్యానాయక్ పోషాలు బద్రు సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు



**కారేపల్లి, మహా :** యూరియా కోసం ఎన్నడు లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబులు విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ శుక్రవారం భాగం రామనర్సయ్య భవన్ లో ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సిడీ తగ్గించుకునే ఎత్తుగడలో భాగమే యూరియా కొరత అని అన్నారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతాంగాన్ని సబ్సిడీలు ఎత్తివేస్తున్న మోదీ, 1శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16లక్షల కోట్లు సబ్సిడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోదీ రైతు వ్యతిరేక చట్టాల్నైన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపిందన్నారు. విద్యుత్ సవరణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారిగా సబ్సిడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను బడ్జెట్ ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ త్వరతగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి మండలం తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా ముండ్ల ఏకాంబరం, కార్యదర్శిగా వజ్జా రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చింతనిప్పుల చలపతిరావు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరావు, బానోత్ బన్సీలాల్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన

- తక్షణమే బోనస్ 20 వేలు ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి
- ఎమ్మెల్యేలు స్పందించాలి లేకుంటే సహించేది లేదు
- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల హెచ్చరిక
- కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ విషయంలో సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు 20 వేలు బోనస్ ప్రకటించాలని లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బి.మధు, షేక్ షావలి, మల్లెల రామనాథం, గూడెల్లి యాకయ్య, కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాల వాటాలో 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకుందన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల ఓట్లతో గెలిచిన కోల్బెల్టు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ నాయకులు విమర్శించారు. లాభాల బోనస్ లో 20 వేలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుందనీ అన్నారు. గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి బట్టి విక్రమార్క గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచినకోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారనీ విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు. సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు ఆర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్యా రమేష్, సతీష్, తాండ్ర విజయ్, రాజశేఖర్, సుణావత్ విజయ్, గూగులోత్ సక్రాం, మాతంగి రాజేష్, భాస్కర్, రాణి, సునీల్ పాల్గొన్నారు.

# కారేపల్లిలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల ధర్నా



**కారేపల్లి, మహా:** గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ పని చేసే డైలీ వర్కర్ల సమస్యలపై శుక్రవారం సీఐటీయు ఆధ్వర్యంలో కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నెం. 64 రద్దు చేయాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, డైలీ వేజ్ వర్కర్స్‌యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు బమ్మ అనంతరాములు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో హాస్టల్ డైలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయడం లేదని కేవలం రూ.11,700 మాత్రమే వేతనంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతీసుకవచ్చిన జీవో నెం.64 నేటి ప్రభుత్వం అమలుకు పూనుకోని వేతనాలు సగానికి సగం తగ్గిస్తుందన్నారు. ప్రస్తుత ఇస్తున్న మాదిరిగానే కలెక్టర్ గెజిట్ ద్వారా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని, పర్మినెంట్ చేయాలని, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు దిబండగా మారిన జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కారేపల్లి మండలానికి వచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు మతఅ, నంద, జి.పద్మ, యు.రాధా, ఎం.గురవమ్మ, పి.కఅష్ణ, సారంగి, కోటమ్మ, సుభద్ర, బావ్ సింగ్, వెంకట్రాం, శ్రీను, ద్వాలి, ఎం.బావ్ సింగ్, పి.అనంత రాములు, స్వరూప, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# పెరుగుతున్న గోదావరి

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వచ్చి గోదావరిలో చేరడంతో గంట గంటకు నీటిమట్టం పెరుగుతుంది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకుందని ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

**కారేపల్లి, మహా :** విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంతర్‌రెడ్డి విద్యరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యార్థుల ఉన్నతికి అధ్యాపకుల కృషితో పాటు, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. తమ పిల్లల ప్రవర్తన, చదువుల విషయంలో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రగతి కార్డులను తల్లిదండ్రులకు అందించారు. ఈ,సంధర్భంగా ప్రిన్సిపాల్ విజయకుమారి కారేపల్లి కళాశాలకు అదనంగా ఆరుతరగతి గదులు నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గదులనిర్మాణానికి ఎస్టిమేషన్ వేయించాలని సూచించారు. అనంతరం కళాశాలలో బతుకమ్మ అడారు. ఈకార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపి, అధ్యాపకులు సుధారాణి, వేణు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారథి, యాకయ్య, లక్ష్మినారాయణ, రమా, కాసిం, రాంబాబు, బాబురావు, షాజిదా, కవిత, కఅష్ణవేణి, యాకూబ్ పాషా, సుధీర్, సిబ్బంది మదార్, ఖాసిం, వెంకటేశ్వరరావు, కావేరి, సరస్వతి, ఖదర్ తదితరులు పాల్గొన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పూలమాలలు వేసి నివాళ్లుఆర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, ఎండీ.యాకూబ్‌అలీ, బానోత్ హీరాలాల్, గుగులోత్ హర్షా, ఆదెర్ల రాములు, మాలోత్ బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంసమితి సింగారం గ్రామపంచాయతీ, పినపాక మండలం ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల కు సంబంధించి దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ ముఖ్య నాయకులతో సమావేశమైన ఆయన స్థానిక నేతలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసినట్లే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, సమితి సింగారం గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పినపాక మండలం



ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్‌లోని జివిఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలోనూ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని. గతంలో ఎన్నో ఇబ్బందులు, పోలీస్ కేసులు ఎదురైనా ధైర్యంగా పార్టీని గెలిపించారన్నారు. ఇకపై కూడా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు.

# కారేపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**కారేపల్లి, మహా:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకను శుక్రవారం కారేపల్లి,విశ్వనాధపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండ బోయినానాగేశ్వరరావు, రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ జిల్లా నాయకులు రేగళ్ల మంగయ్య



మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చ్కైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి తెల్పిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కఅషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు కనతాల ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యం, బెల్లంకొండ వేలాద్రి, యాడారి వెంకన్న, బెల్లంకొండ రాములు, తాళ్లూరి జానకి రాములు. తుపాకుల దర్గులు.జూపల్లి నాగేశ్వరరావు.చెరుకూరి వీరభద్రం.తనకం విజయ్ కొండూరు సత్యం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీర ప్రతాప్ టోనీ, పొలగాని శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నరేందర్, తలారి దేవప్రకాష్, పాసిన్ని నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్ల నాయకులు ఆదెర్ల వినయ్, హెూటల్ రాము, జిలకర వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మికి భక్తులు ఘనంగా పూజలు చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి భజనమండలి ఆధ్వర్యంలో కొత్త బజార్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద అమ్మవారికి రూ.9లక్షలతో అలంకరించారు. 500, 100, 50, 20 నోట్లు, 10, 5 రూపాయల బిల్లలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి ఏర్పాటు చేసిన కుంకుమ పూజకు భారీగా మహిళలు హాజరైయ్యారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు. జీళ్ళచెరువు గ్రామంలోని రామాలయం బజారులో శ్రీ శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవరోజు ధనలక్ష్మి అవతారంలో భాగంగా అమ్మవారికి రూ.7.50 లక్షలు డబ్బులో అమ్మవారికి అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు.



## ఇసుక లారీని పట్టుకున్న పోలీసులు

### ఇసుక లారీలను అడ్డుకున్న మహిళలు..





**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో డిజిఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న ఆరోపణలు నిజమయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున మణుగూరు పోలీసులు ఎటువంటి అనుమతులు లేకుండా సమితి సింగారం పంచాయతీ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఇసుక లారీని పట్టుకున్నారు. ఎటువంటి టీజీఎండిసి నుండి జారీ చేసిన వే బిల్లులు లేవని, స్థానికంగా ఇసుకను అక్రమంగా విక్రయించేందుకు తీసుకువచ్చారని స్థానికులు పోలీసులకు తెలిపారు. లారీని సంఘటన స్థలం వద్దనే నిలిపివేసి డ్రైవర్ను స్టేషన్కు తీసుకువచ్చారు. లారీకి సంబంధించిన ధ్రువపత్రాలు ఇసుకకు సంబంధించిన బిల్లులు చూపించాలని డ్రైవర్ కు సూచించారు. లారీలోని ఇసుక మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల సింగారం తీసుకురాంపురం నుంచి తీసుకువచ్చినట్లు డ్రైవర్ సిఐ నాగబాబుకు తెలిపినట్లు తెలిసింది. ఈ విషయమే డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని సీఐ విచారణ చేపట్టారు. వివరాలు తెలియాల్సి ఉంది. మణుగూరు పరిధిలోనే గోదావరి నది ఇసుక ర్యాంపు నుండి లారీల రాకపోకలతో రహదారులు సిద్ధమవుతున్నాయని ఆరోపిస్తూ స్థానిక మహిళలు ఇసుక లారీలను శుక్రవారం అడ్డుకున్నారు. అధిక లోడులతో రాత్రి, పగలు తిరుగుతూ రోడ్లను గుంతల మయంగా చేస్తున్నాయని మహిళలు ఆరోపించారు. అడ్డు అదుపు లేని లారీల రాకపోకలు ట్రాఫిక్ అంతరాయాన్ని సృష్టించడమే కాక శబ్ద కాలుష్యాన్ని చేస్తూ ఇబ్బందుల పాలు చేస్తోందని వాపోయారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందించి ఇసుక లారీల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చీకటి సూర్యులకు శుభవార్త

### 29న సింగరేణియులకు లాభాల బోనస్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 29వ తేదీన సింగరేణి ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటాను చెల్లించనున్నారు. లాభాల వాటా కింద రూ.819 కోట్ల రూపాయలను యాజమాన్యం పంపిణీ చేయనున్నది. సగటున ఒక్కో ఉద్యోగి సుమారు రూ.1.96 లక్షల బోనస్ ను అందుకోనున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సైతం రూ.5.500 చొప్పున బోనస్ ను యాజమాన్యం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటుంది. బోనస్ చెల్లింపుల విధివిధానాలకు సంబంధించిన సర్క్యులర్ ను శనివారం సింగరేణి యాజమాన్యం విడుదల చేయనున్నది.






## మణుగూరు ఎస్సైగా నగేష్ ఇన్ ఎస్సై రంజిత్ కుమార్ ఔట్

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నగేష్ శుక్రవారం బాధ్యతలు తీసుకోని స్టేషన్ లో ఇన్ అవగా.. ఏసీబీ దాడుల్లో ఎస్ఐ రంజిత్ కుమార్ పట్టుబడి స్టేషన్ నుంచి అవుట్ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నగేష్ మణుగూరు సిఐ నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నగేష్ కు సిఐ నాగబాబు అభినందనలు తెలిపారు. కాగా మణుగూరులో ఏసీబీ దాడుల నేపథ్యంలో ఒక ఎస్సై ఇన్ అవగా.. మరొక ఎస్సై అవుట్ అయ్యారంటూ ఆస్యాస్పద చర్చ పట్టణంలో నెలకొంది.

# కొత్త మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోండి

## కౌంటర్స్ ఏర్పాటు.. చివరి తేదీ అక్టోబర్ 18 .. విలేకరుల సమావేశంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.జానయ్య

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్త మద్యం షాపులో ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.జానయ్య తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశామని, అక్టోబర్ 18 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తుల సమర్పించాలని తెలిపారు. 2025-27 సంవత్సరానికి గాను కొత్త మద్యం షాపుల నిర్వాహనకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలోని 88 మద్యం షాపులకు గాను టెండర్లు ఆహ్వానిస్తున్నామని సెప్టెంబర్ 26వ తేదీ నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు దరఖాస్తుల సమర్పించాలని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం షాపుల కేటాయింపు, డిపాజిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని



పేర్కొన్నారు. అక్టోబర్ 23వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జిల్లా కలెక్టర్ డ్రా నిర్వహించి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రెండు సంవత్సరాల ప్రాతిపదికన షాపులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు నేపద్యంలో షాపుల నిర్వహణ ఉంటుందని అన్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుండి కొత్త మద్యం విక్రయాలు సాగించే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జిల్లాలోని 88 మద్యం షాపులకు జిల్లా కలెక్టర్ రిజర్వేషన్ల ద్వారా కేటాయింపులు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్టి -44, ఎస్సి-7, గౌడ -6, జనరల్ -31షాపులు కేటాయింపు జరిగిందన్నారు. ఆయా రిజర్వేషన్ల ప్రకారం షాపులు కేటాయించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు ఆఫీసులో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గత ఏడాది 5057 అప్లికేషన్లు వచ్చాయని, ఈ ఏడాది మరిన్ని అప్లికేషన్లో పెరిగే అవకాశం ఉన్నట్టుగా యోచిస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది పెద్దమ్మ గుడి దగ్గర షాప్ కు 124 అప్లికేషన్ వచ్చాయని, ఇల్లందులోని షాప్ కు తక్కువగా 22 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ విజయవంతం

**బోనకల్ మహా సెప్టెంబర్ 26:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అనగా 26 నాడు తల్లిదండ్రులు అధ్యాపకులు సమావేశం జరిగింది .రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగిన ఈ మెగా సమావేశాన్ని బోనకల్ మండలంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోనకల్ మండల ఎస్సై శ్రీ పొదిలి వెంకన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మరియు ఏఏపిసి చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క విద్యారంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వారు అందిస్తున్న సదుపాయాలను, తల్లిదండ్రులకు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటుతో ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలకు రిపేర్లకు అందించిన నిధులు గురించి, తరగతి గదులలో సీసీ కెమెరాలను అమర్చడం దానిని పర్యవేక్షించడం కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి తద్వారా కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని తెలిపారు అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు సిబ్బందికి అమలులోకి తెచ్చిన ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయడం వలన హాజరు శాతం పెరిగిందని పీడబ్ల్యూ /ఖాన్ అకాడమి లతో దచేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఐఐటి జేఈఈ/ ఎప్ సెట్ /నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ఇంటర్ బోర్డు అందిస్తున్న ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ విధమైన పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల



భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది అని అన్నారు. బోనకల్ మండల ఎస్సై శ్రీ పొదిల వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు దూరం చేయొద్దని వారి ప్రవర్తనను గమనించమని చక్కగా చదువుకోవడానికి అవసరమైన పరిస్థితులను తల్లిదండ్రులు ఇంటి వద్ద కల్పించాలని సూచించారు ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాశాల సిబ్బంది విద్యార్థులకు కోసం శ్రమిస్తున్నారు తల్లిదండ్రులు వారికి సహకారం అందించి తోడ్పడాలని సూచించారు ప్రతిరోజు కొంత సమయం తమ పిల్లల కోసం కేటాయించాలని కోరారు. బోనకల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని వారికి ఒత్తిడి ఎదురైతే సంప్రదించాల్సిన టెలిమానస్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏఏ పీసీ చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ మాట్లాడుతూ తను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని, అని తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని తెలుసుకోవాలని అన్నారు .మన బోనకల్ కళాశాలకు ఏ ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మేటి ర్యాంకులు వచ్చాయని .అడ్మిషన్స్ పెంచడం ద్వారా కళాశాల బలోపేతం అవుతుందని తల్లిదండ్రులకు వివరించారు ఈ కళాశాలలో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చూడాలని సాయంత్ర సమయంలో ఏ విధంగా వారితో మాట్లాడాలో వారు చదువును ఏ విధంగా గమనించాలో సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్ , పి.లక్ష్మీకాంతం, డి. పద్మావతి, వి. రామకృష్ణ, యం. రమేష్, యస్. రాజేంద్ర, జి. ప్రియ కుమార్ రెడ్డ, ఏ యూఎం కృష్ణ, కె. శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.